# Forum for Good Governance

Regd.No.653/2009

హైదరాబాదు

25-5-2024

## పత్రిక ప్రకటన

ఎన్నికలలో ఏ అభ్యర్థి నచ్చనప్పుడు నోటాకు ఓటు వేస్తున్నారు. అయితే నోటాకు ఓటు వేయడమంటే బరిలో ఉన్న ఏ పార్టీ అభ్యర్థి కూడ నచ్చలేదు అని అర్థం. కాకపోతే నోటాకు ఎన్ని ఓట్లు వచ్చినా పెద్దగా జరిగేది ఏమీ లేదు.

ఈమధ్య పార్లమెంటు ఎన్నికకు గుజరాత్ రాష్ట్రంలో ఒక అభ్యర్థికి లాభపడేటట్లు బరిలో ఉన్న మిగిలిన అభ్యర్థులు అందరూ తమ నామినేషన్ విత్ డ్రా చేసుకోవడం ఒక అభ్యర్థి నామినేషన్ తిరస్కరించడంతో దానితో బరిలో ఉన్న ఆ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడం జరిగింది. అలాగే మధ్యప్రదేశ్‌లో కూడ జరిగింది. ఈ విషయంలో నోటాను ఒక కల్పిత అభ్యర్థిగా గుర్తించి ఏకగ్రీవ ఎన్నికను ఆపాలని సుప్రీమ్ కోర్టులో కేసు నడుస్తుంది.

ఇక స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ఎన్నికల సంఘాలు ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాలలో నోటాను ఒక కల్పిత అభ్యర్థిగా ప్రకటించినాయి. దానితో నోటా బరిలో ఉంటుంది. కాబట్టి తప్పకుండా ఎన్నిక జరగాలి.

తెలంగాణ రాష్ట్రంలో 2019లో జరిగిన పంచాయితీ ఎన్నికలలో కొన్ని గ్రామాలలో సర్పంచ్ ఎన్నిక వేలం వేసి, అధికంగా చెల్లించిన వ్యక్తికి పోటీ ఎవరూ చేయకుండా ఏకగ్రీవ ఎన్నిక జరిపినారు. ఇది ఒక దుష్ట సంప్రదాయం, దీనితో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోలేక పోతారు.

తెలంగాణ రాష్ట్రంలో తొందరలోనే ఎన్నికలు జరుగవచ్చు. మన రాష్ట్రంలో కూడ నోటాను ఒక కల్పిత అభ్యర్థిగా రాష్ట్ర ఎన్నికల కమీషన్ గుర్తిస్తూ చర్యలు తీసుకోవాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌ను కలపి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ విషయంపై తేది 28-5-2024 నాడు ప్రెస్‌క్లబ్‌లో నోటాపై నిష్ణాతులతో ఒక చర్చా వేదిక కూడ నిర్వహించబడుతుంది. అందరూ ఆహ్వానితులే.

భవదీయుడు

యం. పద్మనాభరెడ్డి

అధ్యక్షులు

H.No. 6-1-69, Flat 204, GKR Mansion, Lakdikapool, Saifabad, Hyderabad - 500 004.
Ph. : 040-2323 0334 **Email :** ffggapindia@gmail.com Website : **www. fggindia.org.**